# బ్యాంకర్లు సకాలంలో రుణాలు అందించాలి

- ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను సాధించాలి
- హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ, జూలై 19 : బ్యాంకులు సకాలంలో రుణాలు అందించి ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ బ్యాంకర్లకు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2022 – 23 సంవత్సరంలో రూ.1368.47 కోట్ల వ్యవసాయ పంట రుణాలుగా అందించామన్నారు. అందులో వ్యవసాయ దీర్ఘకాలిక రుణాలు రూ. 514.48 కోట్లతో మొత్తంగా వ్యవసాయ రంగానికి రూ. 2,977.81 కోట్లు బ్యాంకుల ద్వారా ఇవ్వడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ రుణాలను సకాలంలో అందించి లక్ష్యాలను సాధించాలన్నారు. రైతులు పంట రుణాలు సకాలంలో చెల్లించేలా అధికారులు క్షేత్ర స్థాయిలో శ్రద్ధ కనబరచాలని కలెక్టర్ ఆదేశించారు. సూక్ష్మ, చిన్న, మధ్య స్థాయి పరిశ్రమలకు రూ. 1,611.85 కోట్లు, విద్యా రుణాలుగా రూ. 25.70 కోట్లు, గృహ రుణాలుగా రూ. 50.75 కోట్లు అందించామన్నారు. మొత్తం ప్రాధాన్యతా రంగాలకు రూ.4,713.61 కోట్లు అందించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మహిళా సంఘాలకు రూ. 385 కోట్ల రుణాలు లక్ష్యం కాగా ఇప్పటి వరకు రూ. 359.41 కోట్లు అందించి 93 శాతం లక్ష్యం సాధించామని పేర్కొన్నారు. అర్హత ఉన్న సంఘాలకు రుణాలు వెంటనే అందించాలని, రెన్యూవల్‌లో ప్రాసెసింగ్ ఫీజు లేకుండా చూడాలని తెలిపారు. ఏఐఎఫ్, పీఎంఈజీపీ, పీఎంఎఫ్‌ఎంఎఫ్ పథకాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. మత్స్యకారులకు పాల ఉత్పత్తులకు రుణాలు అందించాలని పేర్కొన్నారు.



మోడల్ సీఎస్‌సీ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్, బ్యాంకర్లు

జిల్లాలోని మారుమూల ప్రాంత ప్రజలకు బ్యాంకింగ్, ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడానికి జిల్లాలో 100 మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పర్చేందుకు ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం ద్వారా 35 శాతం సబ్సిడీతో ఈ మోడల్ సీఎస్‌సీ (కామన్ సర్వీస్ సెంటర్లు) కేంద్రాలు నెలకొల్పనున్నట్లు తెలిపారు. జిల్లాలోని 100 గ్రామాలను డిజిటలైజేషన్ ప్రక్రియ ద్వారా ప్రభుత్వ, బ్యాంకింగ్ సేవలు మరింత చేరువ అవుతాయని తెలిపారు. దీనికి సంబంధించిన విధి విధానాలు కలెక్టర్ బ్యాంకర్ల సమావేశంలో చర్చించి ఆమోదించి మోడల్ సీఎస్‌సీ ప్రాజెక్ట్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్, ఎస్‌బీఐ ఆర్‌ఎం రఘునాథ్, నాబార్డ్ డీడీఎం చంద్రశేఖర్, ఆర్‌బీఐ ఎల్‌డీఓ అలీ బాబా, డీఆర్‌డీవో ఏ శ్రీనివాస్ కుమార్, మోడల్ సీఎస్‌సీ ప్రాజెక్ట్ ఇన్‌చార్జ్ బేతోజ్ హరికృష్ణ, జిల్లా మేనేజర్ పసుల పవన్, బ్యాంకింగ్ కంట్రోలర్లు, మేనేజర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### గురుకుల విద్యార్థులకు నగదు ప్రోత్సాహం

మడికొండ : మడికొండలోని బాలికల గురుకులం కళాశాలలో 2020–22 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి అత్యున్నత కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు గురుకుల విద్యాలయ సంస్థ నగదు ప్రోత్సాహం అందజేసింది. ఎన్ రుతుజ, భవాని, దీపిక ఆంధ్రప్రదేశ్‌లోని తాడేపల్లిగూడెంలో ఎన్ఐటీలో సీటు సాధించినందుకు ఒక్కొక్కరికి రూ.40 వేలు, అలాగే హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో చదువుతున్న దీవెన, శ్రావణి, అభినయసిరి, శ్రుతి, హర్షిత, అర్చనకు రూ.25 వేల చొప్పున నగదు బహుమతిని సొసైటీ అందజేసింది. ఈ నగదు ప్రోత్సాహాన్ని విద్యార్థులు కలెక్టర్ సిక్తా పట్నాయక్ చేతుల మీదుగా అందుకున్నారు. నగదు బహుమతి పొందిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ దాసరి ఉమామహేశ్వరి, అధ్యాపకులు అభినందించారు.

## ఆర్టీసీ ఐటీఐలో
# అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలి
### ప్రిన్సిపాల్ వీ మోహన్‌రావు

హనుమకొండ చౌరస్తా, జూలై 19: ఆర్టీసీ ఐటీఐలో రెండో విడుత అడ్మిషన్లకు ఈనెల 31లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ వీ మోహన్‌రావు కోరారు. డీజిల్, మోటర్ మెకానిక్, పెయింటర్, వెల్డర్‌లతో ఆర్టీసీ ఐటీఐని 2022–23 విద్యా సంవత్సరం నుంచి వరంగల్‌లో ప్రారంభించినట్లు తెలిపారు. ఈ విద్యా సంవత్సరానికి నిర్వహించే రెండో విడుత అడ్మిషన్లకు ఆసక్తిగల అభ్యర్థులు iti.telangana.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మిగతా వివరాలకు 0870–2982043, 98494 25319 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

# అత్తింటి వేధింపులకు వివాహిత ఆత్మహత్య

నెక్కొండ, జూలై 19 : కుటుంబ కలహాలతో వివాహిత భూక్యా రాజేశ్వరి(21) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. ఎస్సై జానీపాషా తెలిపిన వివరాల ప్రకారం... మంగళితండాకు చెందిన రాజేశ్వరికి ములుగు జిల్లా దేవగిరి పట్టణానికి చెందిన వాంకుడోత్ రమేశ్‌తో గత సంవత్సరం మేలో వివాహం జరిగింది. రెండున్నర లక్షల కట్నం, అర తులం బంగారం ఇచ్చి వివాహం చేశారు. వివాహమైన రెండు నెలల తర్వాత అదనపు కట్నం తేవాలని రాజేశ్వరిని భర్త, అత్త, ఆడబిడ్డలు శారీరకం, మానిసికంగా ఇబ్బందులు పెడుతుండడంతో రెండు నెలల కిందటే ఆమె పుట్టింటికి వచ్చింది. అత్తింటి వేధింపులతో రాజేశ్వరి ఇంటిలోని గడ్డిమందు మంగళవారం తాగింది. ఆమెను చికిత్స కోసం నిమ్స్ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రాజేశ్వరి బుధవారం మృతి చెందింది. మృతురాలి తండ్రి భూక్యా వెంకన్న ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



రాజేశ్వరి (21)

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలు
### మరో పదిహేను మందికి జరిమానా

కాజీపేట, జూలై 19 : మద్యం తాగి ద్విచక్ర వాహనాలు నడిపినందుకు బుధవారం న్యాయమూర్తి ఇద్దరికి రెండు రోజుల జైలు, మరో పదిహేను మందికి జరిమానా విధించారు. కాజీపేట ట్రాఫిక్ సీఐ కే సుజాత తెలిపిన వివరాల ప్రకారం.. ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ పుష్పారెడ్డి ఆదేశానుసారం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్య కూడళ్లల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ చేశారు. మద్యం తాగి వాహనాలు నడిపిన పదిహేడు మందిని కోర్టు కానిస్టేబుల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ విద్యాసాగర్‌రావు ముందు హాజరు పరిచారు. వారిలో కొక్కొండ టార్జాన్‌చారి, బొంత మల్లయ్యకు జడ్జి రెండు రోజుల జైలు, మరో పదిహేను మందికి రూ. 28,400 జరిమానా విధించారు.

# నీటికుంటలో రామ్ సోరేన్ శవం లభ్యం

నెక్కొండ, జూలై 19 : నెక్కొండలోని ఎఫ్‌సీఐ చల్లా గోదాముల వద్ద నీటికుంటలో గల్లంతైన బీహార్ వాసి శవం రెండు రోజులకు దొరికింది. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం... బీహార్ రాష్ట్రానికి చెందిన పప్పు సూరన్ అరారియా, అతడి తమ్ముడు రామ్ సోరేన్ చల్లా గోదాముల్లో హమాలీ పని చేసుకుంటూ జీవిస్తున్నారు. 17న ఉదయం రామ్ సోరేన్ గోదాముల పక్కనే ఉన్న నీటికుంటలో ఈత కొడుతుండగా మునిగిపోయాడు. ఆ రోజు నుంచి ఈతగాళ్లు గాలిస్తున్నారు. బుధవారం కుంటలో శవం పైకి తేలింది. రామ్ సోరేన్‌కు సరిగా ఈత రాకనే నీటిలో మునిగి చనిపోయాడంటూ మృతుడి సోదరుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఒడిశావాసి మృతి

ఆత్మకూరు, జూలై 19 : మండలంలోని కొత్తగట్టు గ్రామ శివారులో బుధవారం బైక్‌ను ఇసుక లారీ ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందారు. ఎస్సై ప్రసాద్, స్థానికుల కథనం ప్రకారం.. హనుమకొండ నుంచి పరకాలకు వైపు బైక్‌పై వెళ్తున్న ఒడిశా రాష్ట్రానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు విశ్వాస్ (36) కొత్తగట్టు శివారులోఎదురుగా వస్తున్న లారీ ఢీ కొట్టడంతో తీవ్రగాయాలయ్యాయి. అతడిని 108 వాహనంలో వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలిస్తుండగా మార్గ మధ్యంలోనే మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఆర్ట్స్ కళాశాల నుంచి 2కే రన్

హనుమకొండ, జూలై 19: శాఖాహారం అమృతహారం.. మాంసాహారం విషాదం అనే నినాదంతో ప్రతి ఒక్కరూ శాఖాహారులుగా మారాలని నేషనల్ వెజిటేరియన్ మూమెంట్ ఆధ్వర్యంలో వివిధ స్వచ్ఛంద సంస్థల సహకారంతో 2కే రన్ నిర్వహించారు. బుధవారం ఉదయం ఆర్ట్స్ కళాశాలలో వెజిటేరియన్ 2కే రన్‌ను ప్రొఫెసర్ శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించారు. పబ్లిక్ గార్డెన్ వరకు సాగిన ఈ రన్‌లో నగరంలోని వివిధ వాకర్స్ క్లబ్ సభ్యులు, బ్రహ్మకుమారి, గోశాల నిర్వాహకులు దుగ్యాల కిషన్‌రావు, మండల రవీందర్, సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్, బూర రవీందర్, తడక కుమారస్వామి, దేశిని లక్ష్మీనారాయణ, తక్కళ్లపల్లి శ్రీనివాస్, టీవీ అశోక్ కుమార్ పాల్గొన్నారు.




ఆర్ట్స్ కళాశాల నుంచి బయలుదేరిన వెజిటేరియన్ 2కె రన్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★URGENT-Wanted site supervisor with apartment construction knowledge and general site administration. Work location: Warangal. Cell: 7032222340.
NTW-307618

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315008

CHANGE OF NAME

★I, VENGANTI SURENDER, R/o. H.No. 4-1-293, Reddy Colony, Warangal-Hanumakonda-506 001, TS, Changed My Name as VENGANTI SURENDER REDDY, S/o. Venganti Buchi Reddy.
NT-315714

CHANGE OF NAME

★ I, GADDE AMRUTHA LAKSHMI R/o H.No. 19-10-263, Rangashaipet, Khammam Road, Warangal, Warangal District -506005. T.S., have change my name to GADDE AMRUTHA LAXMI (New Name), for all future purposes.
NTW-16634

LOST OF REGISTERED SALE DEED

I, Bheri Chandra Mohan S/o B. Veerabhadra Rao R/o H.No 9-3-1/A, Girmajipet, Warangal, Warangal District have lost Original Regd. Sale Deed No. 4176/92 While I was travelling on Scooter from My House Girmajipet to Warangal Chowrastha. If any one Finds it, Please inform me at the above Address.

CHANGE OF NAME

I, the under signed SURAM RAMANI (New Name) previously called RAMANADEVI M (Old Name) and Residing at H.No 2-2-534/1, Ramnagar, Hanamkonda, Hanumakonda Dist-506001, Telangana, India., and solembly declare.

CHANGE OF NAME

I, the under signed SURAM SRINIVAS REDDY S/o NARSIMHA REDDY (New Name) previously called SRINIVASU S/o NARSIMHA RAMAIAH (Old Name) and Residing at H.No 2-2-534/1, Ramnagar, Hanamkonda, Hanumakonda Dist-506001, Telangana, India., and solembly declare.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం: 9182777552

HANAMKONDA
9182777563
9182777618
9182777213

WARANAGAL
9182777556
9182777557
9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565